# ఆ బావా రావా!

ఆ పిలుపు వినబడగానే మూర్తి షాక్ తిన్నట్లయి, నడక ఆపి అట్టే నిలబడిపోయాడు.

చీకటిపడింది. లైట్లు వెలిగాయి. అతను ధనలక్ష్మి కాలనీ నుంచి నడవాలని బస్టాండ్‌కి నడిచిపోతున్నాడు. అతని నివాసం టీనగర్లో. అందాకా తన కార్లో పంపుతానన్నాడు మూర్తి కలిసినాయన. కాని నాకు నడవడం— బస్సులో ప్రయాణం చేయటమే ఇష్టం. అలా చేస్తేనే వాస్తవ ప్రపంచం కనబడుతుంటుంది అని మూర్తి ఆ పెద్దమనిషికి థాంక్స్ చెప్పి, సిగరెట్ ముట్టించి ఏదో ఆలోచిస్తూ కుమరన్ కాలనీ గుండా నెమ్మదిగా నడిచిపోతున్నాడు.

అప్పుడు మూర్తి ఇస్త్రీ మడతలు నలగని తెల్ల పైజమా, బిస్కెట్ కలర్ సిల్కుజుబ్బా ధరించి ఉన్నాడు. ఎగదువ్విన నొక్కుల జుట్టు, కళ్ళజోడుతో అతను ఆకర్షణీయంగా కనిపిస్తున్నాడు. కుమరన్ కాలనీ మధ్య కొచ్చేసరికి మూర్తికా పిలుపు వినిపించింది. అది వినగానే అతనట్టే నిలబడిపోయి, అది వినవచ్చిన దిశకు తలతిప్పి చూశాడు.

ఆ పక్కన చేరువలో ఉన్న ఒక డాబా ఇంటి ముందు గుమ్మంలో నిలబడి ఉందో యువతి. సహజ సౌందర్యం కన్నా కృత్రిమాలంకరణ జాస్తిగా ఉంది. మూర్తి ఆగి తనవైపు చూడ్డంతోనే తన పిలుపు ఫలించినట్లు ఆమె ఆనందోత్సాహంతో చిలిపిగా చూసి, చిరునవ్వులు చిందించింది. దానితో ఆమె ఎవరో అతనికి అర్థమై పోయింది.

మొదట మూర్తి ఆశ్చర్యపోయాడు. ఆ కాలనీలో, దాని పరిసరాల్లో అన్నీ ఉద్యోగస్తులూ, వ్యాపారస్తుల గృహాలే ఉన్నాయి. వాటి మధ్య ఈ వెలయాలెలా అవతరించింది?!

అంతలోనే అతనికి నవ్వొచ్చింది. అతని చిన్నప్పుడు కల్లుపాకలు ఊరిబయట ఉండేవి. మాంసం దుకాణాలు మరుగుప్రదేశాల్లో ఉండేవి. అటువంటివి ఇప్పుడు గుడుల పక్కనా, బడుల పక్కనా కూడా కనిపిస్తున్నాయి గదా!

అలాగే ఆ రోజుల్లో వేశ్యలకి గుడివాడ పాటిదిబ్బ, ఏలూరు భోగం వాళ్ళ వీధి, రాజమండ్రి మెరకవీధి అలా ఒక్కో వూళ్ళో ఒక్కో ప్రదేశం పేరుపొందింది. మండపేటనైతే ముండల పేటనే నవ్వుకొంటూ చెప్పుకునేవారు. కాని, ఇప్పుడో— పెద్దపెద్ద హోటళ్ళలో, లాడ్జింగుల్లో, ప్రతి ఊళ్ళో 'ఇందుగలడందు లేద''న్నట్లు ఎక్కడ అవసరమైతే అక్కడ ప్రత్యక్షమవుతున్నారుగా!

అదేవిధంగా కులీనులుండే ఆ కాలనీ మధ్య ఆ వారకాంత అవతరించి ఉండవచ్చునని మూర్తి సమాధాన పడుతూనే ఆ ఇంటి వద్దకు మెల్లగా అడుగువేశాడు.

అతని రాక గమనించి ఆమె విజయోల్లాసంతో ఇంట్లోకి పోయి, వీధి గది గుమ్మం అవతల నిలబడి ఆహ్వానపూర్వకంగా చూడసాగింది.

మూర్తి ఆగకుండా, సందేహించకుండా ఆ గదిలోకి ప్రవేశించాడు. నవ్వుతూ తనకేసి రెప్పవాల్చకుండా చూస్తున్న ఆమెను ఎగాదిగా చూస్తూ 'నా పేరు మూర్తి. నీ పేరేమిటి?' అని ప్రశ్నించాడు సూటిగా.



అతని చూపులు తట్టుకోలేక పోతున్నట్లు తల వంచుకుని కాలిబొటన వేలితో నేలమీద ముగ్గు వేస్తూ 'అనసూయ' అందామె తగ్గుస్వరంతో.

మూర్తికి ఆశ్చర్యానికి బదులు నవ్వుపుట్టింది. 'ఎంత' అన్నాడు మందహాసంతో.

'గంటకి యాభైయ్యేనండీ!' అంది అనసూయ ఓరచూపుతో.

'నైటంతా ఉంటే?'

'అయిదు వందలిప్పించండి!'

'అయిదు వందలా?' అన్నాడు మూర్తి.

అతని ప్రశ్నవిని, ఎక్కడ అధికమని జారిపోతాడో అనుకున్నట్లు చూస్తూ 'వారేటు నేను చెప్పినా. మీరెంత ఇచ్చినా సంతోషమేనండి!' అంది అనసూయ.

'అది సరే' అంటూ మూర్తి పైజమాజేబులోంచి మనీపర్సు తీశాడు. దాన్నిండా నోట్లు కూరి ఉన్నాయి. వాటిలోంచి అయిదు వంద రూపాయల నోట్లు పైకి తీశాడు. వాటిని ఆమె కందిస్తూ 'తీసుకో' అన్నాడు.

బేరమాడతాడనుకున్న అతనలా చేసేసరికి అనసూయ బిత్తరపోయి చూస్తూ 'తర్వాత ఇవ్వచ్చు, ఉంచండీ!' అంది.

'తర్వాత నాకేమన్నా అసంతృప్తి కలిగితే, ఇంతెందు కివ్వాలనిపించవచ్చు' అన్నాడు మూర్తి.

'సంతృప్తి కలిగితే?' అంది అనసూయ కొంటెగా.

'అప్పుడేం చేస్తావో నువ్వే చూస్తావుగా' అంటూనే మూర్తి చొరవగా మరో అడుగు ముందుకేసి నోట్లను ఆమె జాకెట్లో దోపాడు.

'అమ్మో, అసాధ్యుడే' అనుకుని అనసూయ 'రండి లోపలకి' అంది.

మూర్తి పర్సులోంచి మరో వంద రూపాయల నోటు తీసి పట్టుకుని 'నీ కెవరూ అసిస్టెంట్లు లేరా?' అనడిగాడు.

'దేనికి' అంది అనసూయ తెల్లబోయి.

'నాకో ఆఫ్ బాటిల్ విస్కీ, సిగరెట్ పాకెట్, బనానా చిప్స్ అవీ కావాలి!'

మూర్తి అలా అనగానే 'ఓ అందుకా? ఉండండయితే' అని అనసూయ లోపలికి చూస్తూ 'ధర్మయ్యా!' అని కేకవేసింది.

'వస్తున్నానమ్మా!' అంటూ ఇంట్లోంచి రెండీలకు రెండీలాగున్న నడివయస్కుడొకడు వచ్చాడు.

అనసూయ మూర్తి చేతిలో ఉన్న నోటు లాక్కుని ధర్మయ్య కందిస్తూ 'వెళ్లి ఈయనక్కావలసినవేమిటో అర్జంటుగా పట్రా' అని ఆజ్ఞాపించింది.

మూర్తి తనకేం కావాలో వివరించాడు. ధర్మయ్య ఊకొట్టి గబగబా బయటకు వెళ్ళిపోయాడు. అనసూయ మూర్తిని డాబామీదికి తీసుకుపోయింది. ఆ డాబా మీద పెద్దగది. కొబ్బరి ఆకులతో నిర్మించబడి ఉంది. అందులో డన్‌లప్ పిల్లో పరుపుగల డబుల్ కాట్‌తో సహా సకల సౌకర్యాలూ ఉన్నాయి.

అవన్నీ చూస్తూ విస్మయ చకితుడవుతూ మూర్తి సోఫాలో కూర్చున్నాడు. అది చూసి 'అదేంటి, ఇలా వచ్చి కూర్చోండి!' అంది అనసూయ బెడ్ మీద కూర్చుంటూ.

'అక్కడకు చేరేముందు నీకో కథ చెప్పాలని ఉంది' అన్నాడు మూర్తి.

అనసూయ ఆశ్చర్యపోయింది. 'ఏమిటీ మనిషి' తన వద్దకు వచ్చిన వారిలో కొందరు నీ కథేమిటి అనడిగిన వారున్నారుగాని నేను కథ చెప్తా, వింటావా అన్నవారెవరూ తగల్లేదింతవరకు. అందుకని ఆమెలేచి వెళ్ళి సోఫాలో అతని పక్కన కూర్చుంది ఒళ్ళు తగిలేట్లు. 'సరే చెప్పండి' అంది ముక్తసరిగా.

# వేశీబాబు

'అంత తొందరేమిటి? నైటంతా ఉంటా గదా!' అన్నాడు మూర్తి.

దానితో అనసూయ మౌనం వహించింది. అతనుకూడా మరేం మాట్లాడకుండా సిగరెట్ కాలుస్తూ ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు.

కాసేపటికి ఆ గది బయటనుంచి 'అమ్మా!' అన్న పిలుపు వినిపించింది.

'వస్తున్నా' అంటూ అనసూయ లేచి వెళ్ళి అంతలోనే విస్కీ బాటిల్, చిప్స్, సిగరెట్ పాకెట్లు పట్టుకొచ్చింది. వాటన్నిటినీ సోఫాలో ముందున్న టీపాయ్ మీద ఉంచి మిగిలిన చిల్లర మూర్తికి అందించబోయింది.

'ఏమిటిది?' అన్నాడు మూర్తి చేతుల్తోనే విస్కీ బాటిల్ మూత తెరవడానికి ప్రయత్నిస్తూ.

'మిగిలిన డబ్బులు'

'ఆ ధర్మయ్యకే ఇచ్చెయ్యి' ...ర్తి తన పని తాను చేస్తూనే.

అనసూయ తెల్లబోయి, మళ్ళీ ...వెళ్ళి 'ధర్మయ్యా!' అని కేకేసింది.

ఆమె తిరిగి గదిలోకి వచ్చేసరికి ... చేతుల్తోనే చాకచక్యంగా విస్కీ బాటిల్ మూ... శాడు. దాన్ని టీపాయ్ మీద పెట్టి చిప్సపాకెట... ఒక చిప్‌నోట్లో వేసుకుని నమిలి చూస్తున్నాడు.

'సారీ!' అంటూనే అనసూయ గబగబా వెళ్ళి ఓ మూలనున్న గాడ్రేజ్ బీరువా తెరిచింది. అందులోంచి ఇస్త్రీ చేసిన పువ్వుల లుంగీ నొకదాన్నీ, ఒక గ్లాసునీ, స్టెయిన్‌లెస్ స్టీలు ప్లేటునీ తెచ్చింది. గ్లాసునీ, ప్లేటునీ టీపాయ్ మీద పెట్టి లుంగీని మూర్తి మెడమీద వేస్తూ 'ముందా బట్టలు తీసేసి దీన్ని కట్టుకోండి!' అన్నది.

మూర్తి ఆ లుంగీని తీసి ఒళ్లో వేసుకుంటూ "ఇదేమిటి, ఒక్క గ్లాసే తెచ్చావు, నీకలవాటు లేదా' అన్నాడు.

అనసూయ సిగ్గుపడుతూ 'మీ దయ' అని ఊరుకుంది.

'అయితే మరో గ్లాసు తే!'

'అక్కర్లేదు నేనంత తాగను. మీరు మిగిల్చిందే చాలు' అంది అనసూయ అతివినయంగా.

'అలాగైతే నీకో చుక్క కూడా మిగలదు' అన్నాడు మూర్తి నవ్వుతూ.

'అమ్మ బాబో! ఇప్పుడిప్పుడే ఆఫ్ బాటిల్ తాగేస్తారా?'

'ఇదే మూలకి నాకు? నాదంతా గాలన్ల లెక్క తెలుసా?'

'అమ్మో!'

'నువ్వేం భయపడ నక్కరలేదు. నిన్నేం కొరుక్కు తినన్లే!'

## కుడి ఎడమైనా పొరపాటు లేదోయ్!

కుడి చేత్తో పనిచేయడం అవసరమైతే ఎడం చేతి సాయాన్ని అందుకోడం. అంతా మామూలు వ్యవహారం. ఎడం చేత్తో పని చేసుకుపోయే అలవాటు. కుడి చేతి అలవాటు అంతగా లేకపోవడం.. అరుదు.. అలా ఉన్న వాళ్ళని 'ఎడం చేతి వాటం' అనడమూ. అడపా తడపా నవ్వుకోవడమూ సహజం.

అదలా ఉంచితే ఎడమనే మొదటిదిగా.. కుడి రెండోదిగా అంటే ఎడం చేత్తో పని చేసుకోడం మామూలయితే అవసరాన్ని బట్టి కుడి చేతిని వాడుకోవడం ఉంటూంది. అంతా ఎడమ చేతి వాటాలే. అది కాకపోవడమే ఇక్కడ వింత. తమకున్న రెండు సాయంగా.. రెండో చెయ్యిగా కుడి చేతిని వాడే అలవాటు. అలాటి జనం ఉన్నారంటే నమ్మ శక్యం కాకపోవచ్చు. కానీ ఉన్నారు.

మడగాస్కర్‌లో నివసించే 'అంతనలాస్' అనబడే ఒకరకమైన మానవ జాతికి ఎడమ చెయ్యి బాగా అలవాటు.

తూనే మళ్ళీ బీరు
అనసూయ గ్లాసు సోడా బాటిల్స్‌నీ,
...లోంచి మరో
ఓ పెగ్‌నూ సోడా విస్కీ పోసుకున్నాడు.
మూర్తి ఖపుకు తాగే అలవాటు లేదు
'నాకు స్టాకిక్కేవ్వదు నాకు. ఏం చేసేది?'
'రా' సర్దునెత్తి ఓ గుక్క తాగి 'ఆ గ్లాసులో
అంట్లూ...లో నువ్వు పోసుకో— కానివ్వు, కథ
నీకెం... చెప్తా' అన్నాడు.

అనసూయ బిత్తరపోతూ ఖాళీగ్లాసులో కొద్దిగా ...పోసుకుని ఒక సోడా బాటిల్ ఓపెన్ చేసి గ్లాసునిండా పోసుకుంది. దాన్ని కూడా కొద్ది కొద్దిగా సిప్ చేస్తూ కూర్చుంది.

మూర్తి అది చూసి నవ్వుతూ తన గ్లాసు టీపాయ్ మీద పెట్టి కొన్ని చిప్స్ తీసి నోట్లో వేసుకుని నములుతూ సిగరెట్ దమ్ములాగి 'అన్నట్లు, నువ్వు సిగరెట్ కాలుస్తావా?' అనడిగాడు.

అనసూయ కూడా కొన్ని చిప్స్ నములుతూ. 'ఏదన్నా మీ ఇష్టమే నా ఇష్టమనుకోండి!' అని ఊరుకుంది.

మూర్తి నవ్వి ఓ సిగరెట్ తీసి ఆమెకందించాడు. దాన్నామె అలవోకగా పెదాల మధ్య పెట్టుకున్నాక అతనే అగ్గిపుల్ల గీసి అంటించాడు. తర్వాత గ్లాసు నందుకుని మరో పెగ్ బిగించి 'ఇక విను కథ చెప్తా' నన్నాడు.

'నేను కథలంటే చెవి కోసుకుంటాను తెలుసాండీ?' అంటూ అనసూయ చనువుగా అతని కానుకుని కూర్చుని 'ఊఁ— చెప్పండి' అన్నది ఆసక్తిగా.

'అయితే విను' అని మూర్తి చెప్పడం మొదలెట్టాడు.


అనగనగా— ఆంధ్రదేశంలో ఒక పట్టణం. అందులో ఒక వీధిలో ఒక బ్రాహ్మణ కుటుంబం ఉంది. దాని పక్క వీధిలో ఒక భోగంవాళ్ళ ఇల్లుంది. బ్రాహ్మణ కుటుంబీకులకు రాము అనే వాడొక్కడే సంతానం. అలాగే ఆ భోగంవాళ్ళకు సీత అని ఒక్కతే బిడ్డ.

రాము, సీత ఆ రెండు వీధులకు కొంచెం దూరంలోవున్న ఒక బడిలో చదువుకొనేవాళ్ళు. వాళ్ళిద్దరికీ అప్పటినుంచే మంచి స్నేహమైంది. వాళ్ళిద్దరి వల్లా ఆ రెండు కుటుంబాలవారికి కూడా పరిచయం కలిగింది. రాము తల్లిదండ్రులు మరీ సనాతనులు కాకపోవడం వల్ల వాళ్ళు సీతను— అందులోనూ తమకు ఆడపిల్లలు లేరని— రాముకంటే అధికంగా ఆదరించేవాళ్ళు. సీతకూడా వాళ్ళని అత్తా, మామ అంటూ చనువుగా మసిలేది.

సీతకు తండ్రెవరో తెలియదు. తల్లి సాని. అయినామరీ చవుకబారుతనం కలది గాదు కనుక రామును గౌరవంగా ఆప్యాయంగా చూస్తుండేది.

అలా సీతారాములు స్కూల్ ఫైనల్ దాకా కలిసే చదివారు. తరువాత సీత పెద్దమనిషయ్యిందని వాళ్ళవాళ్ళు చదువు మానిపించేశారు. రాము తండ్రికి ఆర్థిక స్థోమత లేకపోయినా కొడుకుని కాలేజీకి పంపాలని ఆశించాడు. కాని, ఆయన్ని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక రాము ఇక చదవనని చెప్పేసి, ఉద్యోగ ప్రయత్నాలారంభించాడు.

సీత తల్లి తన వయసుడిగిపోతున్నది, ఆదాయం తగ్గిపోతున్నదని— కూతుర్ని సానిని చేయాలనుకున్నది. వేషసాన్ని కాను, పెళ్ళిచేసుకుని పరువుగా బతుకుతానని సీత ఎదురుతిరిగింది. 'సానిదాని కూతుర్ని ఏ పరువు గలవాడు చేసుకుంటాడే? ఎవడన్నా అప్రాచ్యుడు నిన్ను చేసుకున్నా— ఆపైన నా బతుకేమవుతుందే? ఇంతకాలం రాకుమార్తెలా నీకే లోటు లేకుండా పెంచుకొచ్చింది నిన్నో అయ్య చేతిలో పెట్టి, నేను చిప్ప చేతికి తెచ్చుకుందామనా?' అని ఆమె తల్లి చావబాది, చెవులు మూసింది.




## చెట్లెక్కే చేప

పాపం.. ఆ చేప... నీళ్ళలో ఈదలేదు. బతకలేదు. అంటే ఆశ్చర్యపడాలి. అప్పుడు సరే. చెట్టు మీంచి.. కొమ్మల్లోంచి.. మిల మిల లాడే పెద్ద

రాము చిన్నప్పట్నించే కథలూ కాకరకాయలూ వ్రాయడానికి అలవాటు పడ్డాడు. పాటలూ పద్యాలూ అవీ కూడా వ్రాస్తుండేవాడు. వాటిని పత్రికలకి పంపడం, కొన్ని అచ్చవడం, కొందరు పదీ పరకా పారితోషికం పంపుతూ ఉండడం కూడా మొదలైంది. అందుకని అతను ఆ ఊళ్ళో సరైన ఉద్యోగమేదన్నా దొరక్కపోతే మద్రాసుపోయి, ఏ పత్రికలోనన్నా పని చూసుకోవాలనే ధ్యాసలో పడ్డాడు.

ఆ సమయంలో సీత ఒకసారి అతన్ని రహస్యంగా కలుసుకుంది. 'బావా! మా అమ్మ నాకు కన్నెరికం చేయాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది. నాకది ఇష్టం లేదు. నన్ను ఈ పాపకూపంనుండి కాపాడవా?' అని కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

రాము బిక్కమొహంతో చూచాడు. 'సీతా ఒక కులంవాళ్ళు వంశ పారంపర్యంగా వాళ్ళ వృత్తినే సాగించాలనడం ఈ కాలంలో చెల్లదు. చెల్లకూడదని కూడా నా అభిప్రాయం. అందులో మీది మరీ దారుణం. కులవృత్తి పేరుతో ఈనాడుకూడా భోగంవాళ్ళమ్మాయి. ఇష్టం లేకపోయినా, సానే కావాలనడం సహించరాని విషయంగా భావిస్తాను. కాని ప్రస్తుతం నేనేం చేయలేని దుస్థితిలో ఉన్నాను. నాకు ఆస్తిపాస్తులు లేవు, ఉద్యోగం సద్యోగం లేదు' అని బాధపడ్డాడు.

'నీకా భయం, బెంగలేమీ వద్దు. మాకు బోలెడు నగలున్నాయి. కొంత డబ్బూ వుంది. మా వాళ్ళకి తెలీకుండా అవన్నీ ఎత్తుకొచ్చేస్తాను. ఎవరికీ తెలీకుండా మనిద్దరం ఎక్కడికైనా లేచిపోదాం బావా!' అన్నది సీత కళ్ళు తుడుచుకుంటూ.

ఆ మాట విని రాము నిర్ఘాంతపోయాడు. కాసేపు ఏమీ మాట్లాడలేకపోయాడు. తర్వాత నెమ్మదిగా తెప్పరిల్లి, 'సీతా ఇప్పటికీ నీకు నా గుణం సరిగ్గా తెలియలేదనిపిస్తోంది సుమా! నాకేమాత్రం అవకాశమున్నా ఇటు మా వాళ్ళనీ, అటు మీ వాళ్ళనీ కూడా ఎదిరించి నీ మెళ్ళో మూడు ముళ్ళూ ఏ దేవుని గుడిలోనో వేసి మరీ నా భార్యగా స్వీకరించి పువ్వుల్లో పెట్టి పోషించేవాడిని. కాని, ఇటువంటి పనులు చాటుమాటుగా చేయడం అందులో నువ్వెత్తుకొచ్చిన డబ్బుతో నిన్ను పోషించడం నాకెప్పుడూ గిట్టవు — తెలుసా?' అన్నాడు కాస్త పరుషంగానే.

దానితో సీత విట్టూరుస్తూ తలొంచుకొని వెళ్ళి

కళ్ళతో.. వచ్చే పోయే వాళ్ళని చూసే చేపని చూస్తే.. అంతకన్నా పెద్ద ఆశ్చర్యం.

మలేషియాలో ఫిస్ని యొక్రోబాత్ అనబడే ఠః చేప నీళ్ళలో బతికేసినంత సులభంగా చెట్టెక్కి కొమ్మల్లో ఆడి చకచకా దిగేస్తుందట.

పోయింది. తర్వాత ఒక శుభముహూర్తాన ఆమె 'కన్నెరికం' ఏర్పాటైంది. అందుకు ఆ ఊళ్ళో సరసుడుగా పేరెన్నిక గన్న ఒక ధనికుడు— సీతకు తాతవయసు వాడు నడుంబిగించాడు!

రాత్రి కన్నెరికమనగా ఆనాటి పొద్దుట సీత తలంటుస్నానం చేసి, పట్టుబట్టలు కట్టుకుని సర్వాంగ సుందరంగా తయారై గుడికి వెళ్ళింది. పూజ అయ్యాక ఒంటరిగా రాము ఇంటికి వెళ్ళింది. వాళ్ళింట్లో వాళ్ళకి దేవుడి ప్రసాదం ఇచ్చి రాము గదిలో వ్రాసుకుంటున్నాడని తెలిసి అక్కడికి వెళ్ళింది.

ఆ సమయంలో రాము డ్రాయర్ ముందు కుర్చీలో కూర్చుని దీక్షగా వ్రాసుకుంటున్నాడు. సీత అతనివద్దకి వెళ్ళి ఒక కొబ్బరి ముక్కా, అరటి పండూ ఆ డ్రాయర్ మీద పెట్టింది. ఉలిక్కిపడి తలెత్తి తనకేసి వింతగా చూస్తుంటే సీత తలవంచి అతను వ్రాస్తున్నదేమిటా అని చూసింది.

అప్పుడతనో గేయం వ్రాస్తున్నాడు:

'కన్నెరికం— కన్నెరికం
భారతజాతికి పెద్ద కళంకం!— కన్నెరికం
మొదటి రాత్రికి మూడు వందలూ
పిదప రాత్రులకు పదియూనైదూ...

అంతవరకే వ్రాశాడప్పటికి రాము. అతను తన విషయమై లోలోన ఎంత వ్యథచెందుతున్నాడో సీత అర్థం చేసుకోగలిగింది. ఆ మాత్రానికే ఆమె మనసు పరవశించిపోయింది. వెంటనే వెళ్ళి ఆ గది తలుపులు మూసి గెడ వేసింది. అవతలగా ఉన్న పట్టె మంచం మీద వెల్లకిలా పడింది.

బిత్తరపోయి చూస్తున్న రాముకేసి ఆశగా చూస్తూ 'బావా! నీ బాధ అర్థం చేసుకున్నాను. నన్ను పెళ్ళాడమని గాని, లేవదీసుకుపొమ్మని గాని ఇక నిన్ను కోరను.. కాని కాని నేను సానినైపోయే ముందు నీ పొందు పొందాననే తృప్తిన్నా కలిగించు అదే పదివేలుగా ఆనందిస్తాను జీవితాంతమూ! బావా, రావా' అని పిలిచింది బేలగా.

ఆ మాటలు వినగానే రాము దిగ్గున లేచాడు. కళ్ళేకాదు, చెవులూ మూసుకున్నాడు. తర్వాత అపరరంభ లాగున్న సీతనలాగే వదిలేసి, గెడతీసి తలుపు తెరుచుకుని బయటకు వెళ్ళిపోయాడు తలవంచుకుని.

సీత భారంగా లేచింది. దీర్ఘంగా నిట్టూరుస్తూ వంచిన తలెత్తకుండా వాళ్ళ ఇంటికి వెళ్ళిపోయింది..

ఆ రాత్రి కన్నెరికం జరిగే ముందు, సీత వాళ్ళింట్లో బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది

కథ చెప్పడం ఆపి మరో సిగరెట్ ముట్టించాడు మూర్తి.

అంతవరకూ ఊకొడుతూ వచ్చిన అనసూయ ఆదుర్దాగా 'ఊ! తర్వాతేమైందండీ?' అని ప్రశ్నించింది.

'ఏమో! నాకంత వరకే తెలుసు' అని ఊరుకున్నాడు మూర్తి.

అనసూయ ఆశ్చర్యంగా చూసింది. 'అయితే నాకీ కథ ఎందుకు చెప్పినట్లు?' అనడిగింది.

మూర్తి తలవంచుకున్నాడు. 'నేను నాదారిన పోతుంటే నువ్వు 'బావా, రావా?' అని పిలిచావు. అది ఒక సినిమాపాటలో ముక్క. ఆ పాట మరొకరి పేరుతో డబ్బుకోసం నేను రాసిందే. నువ్వు ఆ సినిమా పాటనే సన్నాకర్షించటానికి తమాషాగా పాడి ఉంటావు. కాని నాకుమాత్రం ఆ సీత పిలిచినట్లు తోచింది. ఆ కథంతా గుర్తుకొచ్చి, మనసు కలతబారి పోయింది. ఎందుకో నీకా కథ చెప్పి పోవాలనిపించింది. అందుకే నిన్న రాత్రికి మాట్లాడుకున్నానంతే గాని, నీతో కులాసాగా కాలక్షేపం చేయడానికి కాదు. నేనిప్పుడటువంటి మూడ్‌లో లేను కూడా' అన్నాడు తగ్గు స్వరంతో.

అతని మాటలు వినగానే అనసూయ తలపంకించింది. 'అలాగా? ఐతే మీ పూర్తి పేరేమిటో చెప్పండి అనడిగింది ఉన్నట్లుండి.

'శ్రీరామచంద్రమూర్తి! దేనికి?' అన్నాడు మూర్తి తెల్లబోతూ.

'మరేం లేదు. ఆ సీత ఆత్మహత్య చేసుకునేందుకు మూలకారకులైన రామూ మీరేననుకుంటున్నాను. నా ఊహ కరెక్టేనా?' అని ప్రశ్నించింది అనసూయ.


మూర్తి మళ్ళీ తలవంచేసుకున్నా[...] సీత అంత అఘాయిత్యం చేస్తుందని [...] కూడా తలవలేదు. అందువల్ల ఆమె [...] నాకు షాక్ కలిగించింది. పిచ్చెక్కినట్లయ్యి, [...]నే ఊరొదిలి పోయాను. కొన్నాళ్ళు ఎటేటో తిరిగి, చివరికి మద్రాసు చేరుకున్నాను. ఇక్కడ కొందరు పెద్ద మనుషులు వాళ్ళ పేర్లతో సినిమా కథలు, పాటలూ, డైలాగులూ అవీ రాయించుకుంటూ కొద్దో గొప్పో డబ్బు ఇస్తూ వస్తున్నారు. నాకు పేరుకాంక్ష ఎప్పుడూ లేదుకనుక ఏ లోటూ లేకుండా జరిగిపోతుంది గదా అని ఇలా కాలం గడిపేస్తున్నాను. ఇందాక కూడా ఒక దర్శక నిర్మాత తన పేరుతో ఒక సినిమా కథ కావాలంటే మాట్లాడి, అడ్వాన్స్ తీసుకుని పోతున్నాను. మధ్యలో నీ పిలుపు, మరిచిపోతున్న ఆ దుర్ఘటనని మళ్ళీ గుర్తుకు తెచ్చి నా మనసు కెలికింది..?

మూర్తి గాద్గదికంగా వివరిస్తుంటే వింటున్న అనసూయ వెక్కివెక్కి ఏడ్వసాగింది, అది చూచి అతను నిర్ఘాంతపోయాడు. 'ఇదేమిటి? మధ్య నువ్వు ఏడుస్తున్నావేమిటి?' అన్నాడు.

'అవునండీ! ఆ సీత ఆదర్శవంతురాలు. కాబట్టే తన కోర్కె నెరవేరలేదని ఆత్మహత్య చేసుకుని ఒక దుష్ట సంప్రదాయానికి తనవరకూ భరతవాక్యం పలికింది. ఆమెతో పోలిస్తే ఇప్పుడు నేనెంత పొరపాటు చేసి ఈ దుస్థితికి చేరుకున్నానో అర్థమై ఏడుస్తున్నాను' అన్నది అనసూయ.

'నువ్వు చెప్పేదేమిటో నా కర్థం కావడం లేదు' అన్నాడు మూర్తి.

'ఇంతకు ముందు నా వద్దకు వచ్చిన విటులలో కొంతమంది నా కథేమిటో తెలుసుకోగోరారు. కానీ మీలా నీకో కథ చెప్తానని ఎవ్వరూ అనలేదు. నన్ను కథ చెప్పమని అడిగిన వాళ్ళకి నేనెప్పుడూ నా నిజ వృ




చెప్పలేదు. వాళ్ళని ఆకర్షించడం కోసం నవ్వుకొంటూ ఉంటే తోటి విద్యార్థి ప్రేమించి పెళ్ళిచేసుకుంటానని లేవదీసుకువచ్చి, ఇక్కడ నేను తెచ్చిన నగలూ నాణేలు అన్నీ వాడుకుని సొమ్ము తనివి తీరా వాడుకుని చివరకు ఓనాడు మాయమైపోయాడనీ, అప్పుడు ఇంటికి తిరిగిపోవడానికి మనస్కరించకా, మరోమార్గం కనిపించకా విధిలేక ఈ వృత్తిలోకి దిగిపోయాననీ ఏవేవో కల్లబొల్లి కథలు చెప్పేదాన్ని.

'మీరు చెప్పిన కథ విన్నాక మీకిప్పుడు నా అసలు సంగతి చెప్పెయ్యాలనిపించింది. చెప్తున్నాను, వినండి' అని అనసూయ కళ్ళు తుడుచుకొని గొంతు సవరించుకుంది.

అంతవరకూ ఆమెను ఆశ్చర్య పరచిన మూర్తి అప్పుడు తానే ఆశ్చర్యపోయి ఆమె వంక కుతూహలంగా చూస్తూ వినసాగాడు.

అనసూయ చెప్ప నారంభించింది. 'మాది పశ్చిమ గోదారి జిల్లాలోని ఏలూరు. అక్కడ ఓ కులీన కుటుంబానికి చెందిన దాన్ని. నాకే లోటు ఉండేది కాదు. హాయిగా స్కూలుకు పోయి, చక్కగా చదువుకుంటూ ఏ చీకూ చింతా ఎరుగకుండా గడిపేదాన్ని. అయితే సినిమాలు చూడ్డం, సినిమా పత్రికలు చదవడం ఒక పిచ్చిగా పట్టుకుంది నాకు. ముఖ్యంగా మన సినిమా పత్రికలలో తారల జీవితాల గురించి వ్రాసే వ్రాతలూ, వేసే రంగుల బొమ్మలూ అవి చదువుతూ ఉంటే చూస్తూ ఉంటే 'ఆహా ఏమి జీవితాలు వాళ్ళవి' అనిపించేది. ఏనాటికైనా ఒక సినిమాస్టార్‌ని కాగలిగితే జన్మ ధన్యమైపోయినట్లేనని కలలు గనేదాన్ని. నాతో చదువుకునే వాళ్ళల్లో మరి కొందరమ్మాయిలు కూడా నాలాగే ఊహాలోకాల్లో తేలిపోతూ ఉండేవాళ్ళు. చివరికి ఒకసారి నేనూ, మరో అమ్మాయి తెగించి ఎవరికీ తెలియకుండా ఈ మద్రాసుకొచ్చేశాం.

# రక్షణమంత్రి



దేశంకోసం ఎల్లవేళలా మిగతావారి ప్రాణాలను ఒడ్డే త్యాగపురుషుడు.

—యర్రంశెట్టి సాయి

'ముందు మా అభిమానులైన తారల ఇళ్ళకు వెళ్ళాం. కొందరసలు కలవనే లేదు. కలిసినవాళ్ళు మా కోరిక నెరవేర్చడానికి అశక్తత వెలిబుచ్చారు. ఎవరెవరినో కలిసి ప్రయత్నించమని ఉచిత సలహాలిచ్చి తప్పుకున్నారు. ఈ తిరుగులాటలోనే మా వద్ద ఉన్న నగలూ నాణేలూ సెలవైపోయాయి. అప్పటికి ఈ తారల జీవితాల నేపథ్యంకూడా చాలావరకు తెలిసివచ్చింది.

'అప్పుడు ఇళ్ళకు తిరిగి వెళ్ళలేకా, ఇక్కడ బతికేందుకు ఎక్స్‌ట్రా నటీమణులమై పోయాం. ఈ స్థితిలోనే ఈ సినీ మాయాలోక వాస్తవ విషయాలు మాకు అర్థమయ్యాయి. సినిమా పత్రికల్లో కనిపించే తారలు నూటికి కోటికి ఒక్కరే! వందలు వేలు ఈ సినిమాలోకంలో చెప్పరాని దుర్భర జీవితాలనుభవిస్తున్నారు. ఈ అధిక సంఖ్యాకుల గురించి అవసరమైనంతగా నన్నా ఈ సినిమాపత్రికలు ప్రచారం చేస్తుంటే మా బోటి అమాయకులెందరో ఇలా పతనం కాకుండా ఉండే అవకాశం ఏర్పడుతుందని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను, మీరేమంటారు?' అని ఆగింది అనసూయ.

నోరావలించి వింటున్న మూర్తి ఉలిక్కిపడ్డట్లు చూసి 'నువ్వు చెప్పింది అక్షర సత్యమంటాను. కాని, 'ఇంతా జరిగిపోయాక సీతకథ విని నువ్వు ఏడవటం దేనికో నాకర్థం కావడం లేదు సుమా!' అన్నాడు.

ఆ మాట వినడంతోనే మళ్ళీ అనసూయను ఆవేదన ఆక్రమించుకుంది. కళ్ళ నీరు కమ్ముతుండగా గొంతు బొంగురవుతుండగా ఆమె తలవంచుకుంది. 'మూర్తిగారూ, నాలాంటి వాళ్ళిలా పతనమైపోవడానికి ఆ సినిమాపత్రికల వంటివి మాత్రమే కారణం కాదనీ, మాలో దౌర్బల్యం కూడా ఒక కారణమేననీ సీత కథ విన్నాక నేను గ్రహించగలిగానండీ! అందుకే ఏడుపొచ్చింది'.

'అదేమిటి? నా కర్థం కావడం లేదింకా'.

'మరేం లేదండీ! తనకిష్టంలేని తప్పుడు పని చేయక తప్పదని తేలిపోయాక దాన్నెదిరించలేనని తెలుసుకున్నాక కూడా సీత ఆ పనిచేయడానికి లొంగిపోక ఆత్మహత్య చేసుకుని తనవరకూ ఓ ఆదర్శాన్ని సృష్టించింది గదా! నేను కూడా ఇక్కడ నేననుకున్నది జరుగక అది నా బోటివారికి కలలో స్వర్గమేనని తేలిపోయాక మరో విధంగా ఈ విషమ పరిస్థితిని తొలగించుకునే ఆలోచన, ధైర్య సాహసాలు చేయక ఇలా పతనమై పోవడం ఎంత సిగ్గుచేటైన విషయమని సీత కథ విన్నాక నాకనిపిస్తోంది. నూరేళ్ళ నిండుబతుకును చేజేతులారా సర్వనాశనం చేసుకున్నానే అని ఏడుస్తున్నాను' అని భోరుమంది అనసూయ.

మూర్తి సాదరంగా తలనిమురుతూ, సానుభూతి స్వరంతో, 'చేతులు కాలాక ఆకులు పట్టి లాభంలేదన్నది అన్ని సందర్భాలలో సరయినది కాదేమో అనుకుంటాను నేను. ఇప్పటివరకైనా నీ వరకూ మించిపోయింది లేదు. నువ్వు నిజంగా ఈ బతుకును అసహ్యించుకుంటూ ఉంటే నిన్ను నేను చేరదీయగలను. నేనిప్పుడు ఒంటరిగా తాడు తెగిన గాలిపటంలా గున్నాను. నువ్వు తోడైతే, నేను సీతకు చేసిన అన్యాయానికి ఈ విధంగానైనా కాస్త పరిహారం చెల్లించుకున్నట్లు భావిస్తాను. అప్పుడు ఆమె ఆత్మకూడా తప్పక శాంతి పొందుతుందని నమ్ముతున్నాను' అన్నాడు.

తన చెవులను తాను నమ్మలేకపోతున్నట్లు అనసూయ మూర్తి కేసి చూచింది. 'నిజంగానాండీ?' అన్నది ఇంకా నమ్మకం కలగనట్లు.

'నిజంగానే!' అంటూ ఆమె చేతిలో చెయ్యివేశాడు మూర్తి.

'అంతకంటే నాకింకేం కావాలండీ? ఒక దాసీదానిలా ఉంచుకున్నా మీ పంచన జీవితాంతమూ సంతోషంగా పడి ఉంటాను' అన్నది అనసూయ అతని పాదాల మీదకు వాలిపోతూ.

'పిచ్చిదానా! దాసిలా గుండే కర్మేం పట్టిందిక? అర్ధాంగిగానే ఉంటావు, చూడు!' అంటూ మూర్తి ఆమెను లేవనెత్తి గట్టిగా కావలించుకుని గాఢంగా చుంబించాడు.

○

